గౌరవనీయులైన న్యాయమూర్తిశ్రీ.ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర నారాయణ.

కుటుంబ న్యాయస్థానం అప్పీలు నెంబరు.196/2015

తీర్పు:

(తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి)

విజయవాడ కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి ఐ.ఏ.నెంబరు.687/2015 (ఓ.పి.నంబరు.711/2015)లో జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కుటుంబ న్యాయస్థానం చట్టంలోని సెక్షన్ 19 కింద ఈ అప్పీలు దాఖలైంది.

ప్రస్తుత అప్పీలుదారు భార్య అయిన ప్రతివాది తనకు నెలనెలా మనోవర్తి కింద రూ.30,000/- మరియు పిటిషన్ షెడ్యూల్ ఆస్తి ఖర్చులు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ పైన చెప్పబడిన ఓ.పి. దాఖలు చేసింది.ఓ.పి.లో ఉత్తర్వులు పెండింగులో ఉండగా పిటిషన్ షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతం చేయడం గాని లేక దాని మీద ఏదైనా రుణభారం కల్పించడం గాని చేయకుండా ఆపిలెంట్ నిరోధిస్తూ ఇంజక్షన్ ఉత్తర్వులు ఇవ్వాల్సిందిగా అభ్యర్ధిస్తూ ప్రతివాది-భార్య ఆర్డర్ XXXIX, రూల్స్ 1 మరియు 2 సివిల్ ప్రొసీజరు కోడ్ (వ్యవహార స్మృతి) కింద ఐ.ఏ.నంబరు.687/2015 దాఖలు చేసింది. సదరు దరఖాస్తులో కుటుంబ న్యాయస్థానం ఏక పక్ష ఉత్తర్వులు జారీ చేసింది.

అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ. వి.యస్.ఆర్. ఆంజనేయులు మరియు మిస్.కె.యం.జ.డి.శ్యామసుందరి ప్రతివాది తరపున విద్యావంతులైన న్యాయవాది వాదనలను విన్నాము.

ఓ.పి.నంబరు.711/2015లో తీర్పు వెలువడేంత వరకు ఏక పక్షపు మధ్యకాలిక నిషేధాజ్ఞ ఉత్తర్వులు మంజూరు చేసినట్లుగా ఉత్తర్వులలోని ఆపరేటివ్ భాగం చేస్తేనే తెలుస్తోంది. అదే సమయంలో, సదరు ఉత్తర్వును ప్రతివాదం చేయడానికి అప్పీలుదారుకి అవకాశం కూడా ఉంది.

పైన పేర్కొన్నబడిన ప్రకారం, సవాలు చేయబడిన ఉత్తర్వులను రద్దు చేస్తూ ఐ.ఏ.నంబరు.687/2015లో కౌంటర్ అఫిడవిట్టు (ఎదురు ప్రమాణ పత్రం) దాఖలు చేసే అవకాశాన్నిఅప్పీలుదారునికి ఇవ్వడం సముచితమని భావిస్తూ సదరు ఐ.ఏ.లో పార్టీల వాదనను పరిశీలించిన తర్వాతే సముచిత ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కుటుంబ న్యాయస్థానాన్ని ఆదేశించడ మైనది.

ఆ ప్రకారంగా, పైన ఉదహరించిన ఆదేశాల కనుగుణంగా అప్పీలు అనుమతిస్తూ తీర్పు చేయడమైనది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు..

ఈ అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి ముగించడమైనది.

ఆర్.సుభాష్ రెడ్డి న్యాయమూర్తి

ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి

తేదీ.30.09.2015